7 నుంచి జగనన్నే మా భవిష్యత్తు

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఈనెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. ఈ నాలుగేళ్ల పాలనలో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని చెప్పారు. ప్రజలకు ఇంకేమైనా అవసరాలను తీర్చాల్సి ఉందా? అన్న విషయాలను కూడా గుర్తిస్తామని తెలిపారు. బుధవారం విజయనగరంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజక వర్గాల్లోనూ 14 రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ తరపున నియమితులైన గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు ఇందులో భాగస్వామ్యం అవుతారని వివరించారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే లబ్ధిని అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం వల్లే 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు గుణపాఠం చెప్పారని కోలగట్ల అన్నారు. ఇప్పుడు ఒంటరిగా ఎన్నికలకు వెళ్ళలేక పొత్తుల కోసం తాపత్రయపడుతున్నారని విమర్శించారు. విద్య,వైద్యం, వ్యవసాయ రంగాల్లో సమున్నత అభివృద్ధికి పనిచేస్తున్న ప్రభుత్వాన్ని... గ్లోబల్ ప్రచారంతో ఓడించ గలమని భావిస్తే.. అది వారి అవివేకం, అత్యాశే అవుతుందని అన్నారు. నగర సుందరీకరణలో భాగంగా ఐస్ ఫ్యాక్టరీ కూడలి వద్ద ఉప్పు సత్యాగ్రహం సందర్భాన్ని గుర్తు చేస్తూ.. ఏర్పాటుచేసిన దండి మార్చ్ విగ్రహాలను గురువారం ఆవిష్కరించనట్లు కోలగట్ల తెలిపారు. ఉదయం 11 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదగా జరగనున్న ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రజలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం: భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్ర మంలో కలెక్టర్ సూర్య కుమారి, ఎమ్మెల్సీ రఘురాజు తదితరులు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా, జిల్లా పరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, సిఇవో అశోక్ కుమార్ తదితరులు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడారు. నేటి తరం యువత, విద్యార్థులు మహనీయుల జీవిత విశేషాలను తెలుసుకోవాలని అన్నారు. చదువు అనే మార్గాన్ని అనుసరించి ఆయన ఎన్నో పోరాటాలు చేశారని, స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటి చెప్పారని గుర్తు చేశారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నా.. సామాజిక చైతన్యం తీసుకు రావాలన్నా చదువే అసలైన ఆయుధమని విశిష్ట అతిథి ఎమ్మెల్సీ ఇందు కూరి రఘురాజు అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణ పతిరావు, జిల్లా పరిషత్ సీఈవో అశోక్ కుమార్, మెప్మా పీడీ సుధాకర్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రత్నం, ఆ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో.....

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కార్యాలయంలో స్వర్గీయ బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అశోక్ కుమార్, గజపతినగరం జెడ్పీటీసీ గార తౌడు, రాజ్ కుమార్, డీపీఓ నిర్మల దేవి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తులో చురుగ్గా పాల్గొనాలి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి: జగనన్నే మా భవిష్యత్ ప్రచార కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు స్థానిక నాయకులు చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సూచించారు. బొబ్బిలి నియోజక వర్గం బొబ్బిలి మండల పార్టీ కార్యాలయంలో బుధవారం మండల జేసీఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు, స్థానిక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఏప్రిల్ 7వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి 15 నుంచి 20 నిమిషాల పాటు కేటాయించి వారితో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను వివరించాలన్నారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు ప్రచార సామాగ్రిని ఆయన చేతుల మీదుగా సచివాలయ కన్వీనర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, మండల జేసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, ఉత్తరావల్లి అప్పలనాయుడు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించండి

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రతి ఇంటికీ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, అందజేస్తున్న సంక్షేమ పథకాలను గృహసారధులు, కార్యకర్తలు, నాయకులు వివరించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఎస్.కోట మండలం వెంకటరమణపేట, ఎస్.కోట 1, 2 సచి వాలయాల పరిధిలో 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమానికి సంబంధించిన కిట్లు పంపిణీతో పాటు గృహసారధులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్నే మా భవిష్యత్తు గోడ పత్రికలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎంపీపీ ఎస్.సోమే శ్వరరావు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సండి సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ముమ్ములూరి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ మోపాడ కుమార్, జేసీఎస్ మండల ఇన్చార్జ్ కె.వెంకటరావు, పోతనపల్లి వెంకట్రావు, సాధుబాబు, వెంకటరమణపేట సర్పంచ్ రామకోటి, ఎంపీటీసీ రామచంద్రుడు, ఆవాల కృష్ణ, ఉల్లి శంకర్, ఒబ్బిన సతీష్, మోపాడ కోటి తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడుల నిర్ణయాలపై అవగాహన

విశాలాంధ్ర - నెల్లిమర్ల: మనం ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టేటప్పుడు నిర్ణయాలు ఎలా తీసుకోవాలనే అంశంపై విశాఖపట్నంనకు చెందిన ఐఐఎం అసోసియేట్ ప్రొఫెసర్ బి.శ్రీరంగాచార్యులు వివరించారు. బుధవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన డెసిషన్ మేకింగ్ విత్ స్ప్రెడ్ షీట్స్-అనే అంశంపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తక్కువ పెట్టుబడులు పెట్టి ఎక్కువ లాభాలు ఆర్జించాలనుకుంటారని అన్నారు. అందుకు అనుసరించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. అనంతరం ఆయనను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పివిస్వీ రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.సోమశేఖర్, పలువురు బిబిఎ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీపురుపల్లి: అయ్యప్పస్వామి వారి జన్మదినం సందర్భంగా పుర్రెయవలస శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప దీక్ష పీఠం, రెడ్డిపేట వద్ద శ్రీ తత్వమసి ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సన్నిదానం వారు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని చీపురుపల్లి మండల సీనియర్ నాయకులు ఎంపీపీ ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల వైసీపీ అధ్యక్షులు జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాస నాయుడు నిర్వహించారు. ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో పాపినాయుడు, రామలింగపురం సర్పంచ్ ఇప్పిలి రాము, క్లాసిక్ రమణ, కెల్లా గోపి, కంది దుర్గారావు, సత్యనారాయణ, రవి, కొరదా సూరి, కంది సత్యం, మొండేటి కిషోర్ అయ్యప్ప స్వామి భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను

విశాలాంధ్ర - గరివిడి: దివ్యాంగులకు ప్రభుత్వం అనేక పథకాలను అందిస్తుందని వాటిని లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను అన్నారు. పట్టణంలో భవిత కేంద్రం నందు ఉపకారణాల పంపిణీ కార్యక్రమంలో చిన్న శ్రీను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలో గల మొత్తం 21 మంది దివ్యాంగ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు (వీల్ చైర్స్, సి.పి.చైర్స్, మూడు చక్రాల సైకిళ్ళు, వినికిడియంత్రాలు, క్రచేస్, రొలేటర్స్ వంటి వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, మండల పరిషత్ అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి , మాజీ ఎ.ఎం.సి. చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, స్థానిక సర్పంచ్ ప్రమీల కుమార్, ఎంఈఓ పి.రామారావు, ఐఈఆర్‌టి రమణారావు, సుమలత, దివ్యాంగ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీతంలో హ్యాకథాన్ - 2023 ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల, ప్రముఖ వెబ్ డెవలప్‌మెంట్ కంపెనీ అయిన బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ సంయుక్తంగా హ్యాకథాన్-2023ను అట్టహాసంగా ప్రారంభించారు. ఇది జాతీయ స్థాయిలో జరిగే టెక్నికల్ సింపోజియం. సీతం హ్యాకథాన్ - 2023 స్మార్ట్ విజయనగరం అనే నేపథ్యంతో జరగనుంది. ఈ కళాశాలలో ప్రతి సంవత్సరం జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం టెస్లా ఇన్నొవేషన్ ప్రాజెక్ట్ పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని జె.ఎన్.టి.యు - గురజాడ విజయనగరం ఉప కులపతి ఆచార్య డాక్టర్ వెంకట సుబ్బయ్య, సత్య విద్య సంస్థల సెక్రటరీ కరెస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కీమా టెక్ సి.ఇ.ఓ నాయుడు సుంకరి, బ్రెయిన్ ఓ విజన్ సి.ఇ.ఓ గణేష్ నాగ్ పాల్గొని విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్. ఎం.శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ ప్రతి ఏటా సీతం టెక్నికల్ ఫెస్ట్‌లో అనేక జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొని వారి ఆలోచనలను మరింత మెరుగు పర్చుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయుడు సుంకరి, కన్వీనర్‌గా సి.ఎస్.ఇ. విభాగాధిపతి డాక్టర్. జి.వేణు మాధవరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యా సంస్థల్లో సెలవు రోజుల్లో తరగతులు

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నసెలవు దినములో కూడా కొంతమంది ప్రైవేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బి.రవికుమార్ డిమాండ్ చేశారు. సెలవు దినాల్లో కూడా తరగతుల వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు.

విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న విద్యాసంస్థ యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకి నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు.

ప్రణాళికాబద్ధంగా జిల్లా అభివృద్ధి

డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం: కొత్తగా ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నట్లు డిప్యూటీ ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖమంత్రి పీడిక రాజన్న దొర తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో మెయిన్ రోడ్డునుండి నూతనంగా నిర్మించిన కార్యా లయ ముఖద్వారాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాకు 600 కోట్ల రూపాయలతో వైద్య కళాశాల మంజూరైనట్లు తెలిపారు. నూతన కలెక్టరు కార్యాలయం, వైద్య కళాశాల నిర్మాణానికి అవ సరమైన భూములను గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే పనులు మొదలు పెట్టనున్నట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం, ఇతర జిల్లా కార్యాలయాల నిర్మాణం కోసం పార్వతీపురం మండలం అద్దాపుశీల గ్రామంలో ఎ.59.87 సెంట్ల విస్తీర్ణం గుర్తించబడిందని తెలిపారు. "జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష కార్యక్రమం క్రింద 21,353 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయబడ్డాయని, దీని కోసం 6.10 లక్షలరూపాయలు వెచ్చించినట్లు, ప్రభుత్వం

అందిస్తున్న పరిమిత వనరులతో జిల్లా అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఖరీఫ్ సీజన్లో జిల్లాలో గల 306 రైతు భరోసా కేంద్రాల ద్వారా 25,043 క్వింటాళ్ళ విత్తనాలు సరఫరా కాగా, అందులో 18,966 మంది గిరిజనులకు 3,101 క్వింటాళ్ళ విత్తనాలు సరఫరా చేయడమైనది. వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం జీసాన్ పథకం క్రింద 1.34 లక్షల రైతు కుటుంబాలకు రూ.185 కోట్లు చెల్లించడమైనదని తెలిపారు. కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అందించిన ప్రోత్సాహంతో కలెక్టరు కార్యాలయంనకు కావలసిన వసతులు సమకూర్చినట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, రెవిన్యూ డివిజిల్ అదికారి కె.హేమలత, ఎమ్మెల్యేలు అలజంగి జోగారావు, పాముల పుష్పశ్రీవాణి, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్ నైపుణ్యాలను గుర్తించి కానిస్టిట్యుషనల్ అసెంబ్లీలో అవకాశం కల్పించారని చెప్పారు. 1946లో మొదటి కేబినెట్‌లో కార్మికశాఖా మంత్రిగా ఆరు సం వత్సరాలు పనిచేశారన్నారు. పాలకొండ ఎస్సీ వసతి గృహం 8వ తరగతి విద్యార్థిని జె. అనిత మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ చరిత్రను శాసించారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, డీఎస్పీ ఎ. సుభాష్, ఇన్‌ఛార్జ్ జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారిత అధికారి పి.శశిధర్ కుమార్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా. ఎంవిఆర్ కృష్ణాజి, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పరిశ్రమల అధికారి పి.సీతారాం, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి పి.సూర్యనారాయణ, ఎపి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సామల సింహాచలం, వివిధ సంఘాల సభ్యులు శ్రీదేవి పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో

బెలగాం : బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాల కోసం నిలబడి, సామాజిక న్యాయం కోసం పోరాడుతామని దళిత హక్కుల పోరాట సమితి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తోట జీవన్న అన్నారు. ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే 40 సంవత్సరాలు ఒక మంత్రిగా కొనసాగారని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి గుజ్జ జనార్ధన, జిల్లా అధ్యక్షులు ఎన్. సింహాచలం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య, దళిత హక్కుల పోరాట సంఘం సీనియర్ నాయకులు సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

సీతారామ కళ్యాణం జరిపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: స్థానిక వేమకోటి వారి వీధిలో శ్రీ విద్యా సర్వ మంగళాదేవి పీఠం అధ్యక్షులు మురపాక కాళిదాసు యాజీ ఇంటి వద్ద గల శ్రీ సీతారామ దేవాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర సతీ సమేతంగా పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరములుగా జరుగు తున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవములో పాల్గొనడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. లోక కళ్యాణార్థం కాళిదాసు శర్మ చేస్తున్న పూజా కార్యక్రమాలు చాలా ఆనందదాయకమన్నారు.

మహిళా సంఘాలకు రూ.5.30 కోట్లు పంపిణీ

విశాలాంధ్ర - సీతంపేట: ఐటీడీఏ క్రీడా ప్రాంగణంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం సీతంపేట మండలంలో 6000 కుటుంబాల మహిళా సంఘాలకు మూడో విడత రూ.5.30 కోట్ల చెక్కు పాలకొండ ఎమ్మెల్యే కళావతి,



ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి.నవ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలకొండ ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీడి నారాయణరావు, ఎంపీపీ బి ఆదినారాయణ, జడ్పిటిసి ఎస్ లక్ష్మి, ఎంపీడీవో కే సత్యం, ఏఎంసీ చైర్మన్ మోహన్ రావు, మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

ఆసరా ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి: ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/ బెలగాం: ఆసరా పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సహాయం అందించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడినట్లు శాసన సభ్యులు అలజంగి జోగారావు తెలిపారు. బుధవారం జూనియర్ కాలేజీ గ్రౌండులో మున్సిపల్ కమిషనర్ జె.రామప్ప నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆసరా పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలలో యిచ్చిన హామీలు నెరవేరుస్తున్నారని తెలిపారు. మూడవ విడతగా 826 సంఘాల 8288 సభ్యులకు 5.94 కోట్ల రూపాయలను అందిస్తున్నట్లు తెలిపారు. బకాయి ఉన్న మిగిలిన మొత్తాన్ని నాలుగవ విడతలో చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసరా రుణం చెల్లింపు చెక్కును లబ్ధిదారులకు అందించి, ముఖ్యమంత్రి ఫోటోకు పాలాభిషేకం చేసారు. అనంతరం ఈ నెల 7వ తేదీ నుండి ప్రారంభిస్తున్న జగ నన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పోస్టరును లబ్ధిదారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ బోను గౌరీశ్వరి, నియోజకవర్గ పరిశీలకులు శోభా హైమావతి, మున్సిపల్ వైస్ చైర్మన్లు రుక్మిణి, గున్నేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పాలకొండ: స్థానిక ఎస్‌వీఆర్ డిగ్రీ కాలేజీ ఆవరణలో వావిలపల్లి రమణమూర్తి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం భారతం మన్యం జిల్లా సమావేశం జరిగింది. అకాల వర్షాలు, గాలుల వల్ల సంభవించిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పరిహారం ఇచ్చే రైతులను ఆదుకోవాలని సమావేశం ప్రభుత్వాన్ని సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పల నాయుడు డిమాండ్ చేశారు. జిల్లా ప్రథమ మహాసభలు పార్వతీపురంలో మే 8, 9 తేదీల్లో జరుగుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈనెల ఆరు ఏడు తేదీలు జరగవలసిన మహాసభలు చలో ఢిల్లీ, అకాల వర్షాలు కారణంగా మే నెలకు వాయిదా వేసినట్టుగా తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు సాగునీరు, ఏనుగులు వల్ల పంట ప్రాణం నష్టం, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లేకపోవడం, రైతుల పండిస్తున్న పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు అందకపోవడం వంటి అంశాలు చర్చించడం జరిగిందన్నారు. అకాల వర్షాలు వల్ల నష్టం జరిగిన రైతులకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పిట్ట రమణ, పాలవలస రామినాయుడు, వెలమల సత్యనారాయణ, యామల సింహాచలం, పామోటి వైకుంతరావు, వండాన కూర్మారావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ళ కాలనీలో మేజిక్ సోక్ ఫిట్ ఏర్పాటుపై అవగాహన

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో జగనన్న హౌసింగ్ కాలనీలలో నిర్మాణం చేపడుతున్న పూర్తయిన ఇళ్ళులో వ్యర్థ నీటి నిర్వహణను తొలగించడానికి మేజిక్ సోక్ ఫిట్ ఏర్పాటుపై అవగాహన కల్పించాలని ఆర్ డబ్ల్యు ఎస్ డివిజనల్ ఇంజనీర్ హనుమంతరావు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ అధ్యక్షతన సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంటులకు, గృహ నిర్మాణ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న కాలనీలో ఇళ్ల లోపలి నుంచి రోడ్డుపైకి వచ్చే మురుగునీరు, వాడుకనీరును మేజిక్ సోక్ ఫిట్‌లోకి పంపించే ఏర్పాట్లు చేయడం వల్ల భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పవన్ కుమార్, గృహ నిర్మాణ శాఖ జేఈ జానకిరాం, ఈఓపీఆర్డీ వర్మ తదితరులు

ఉపాధి హామీ పనుల పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని కాసాపేట, పనుకుపేట, చినబోగిలి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ముందుగా పనుల వద్ద మస్తర్లు పరిశీలించి పలు సూచనలు చేశారు. వేతనదారులకు నిర్దేశించిన పనులు రెండు పూటలా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా చేయాలని కోరారు. ఆయనతో పాటు మండల ఏపీఓ వి.భాను, ఈసీబీవీ కృష్ణా రావు, టీఏలు శ్రీనివాసరావు, శ్రీదేవి, జానకిలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాళికామాత ఆలయానికి లక్ష విరాళం

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: దాసన్నపేట రింగ్ రోడ్‌లో గల శ్రీ కాళికా మాత ఆలయానికి వైసీపీ సీనియర్ నాయకులు పిళ్లా విజయ కుమార్ బుధవారం లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయ పెద్దలు, కమిటీ సభ్యులు అభ్యర్థన మేరకు విజయ్ కుమార్ ఆలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట లీలప్రసాద్, సాధునపల్లి వెంకట్‌రావు, ప్రభాస్ శ్రీను, పంతులు శ్రీను, లక్ష్మణ్‌రావు, ఆలయ పూజారి ఆదిత్య పాల్గొన్నారు.

బూత్ స్వసక్తి అభియాన్‌పై శిక్షణ

విశాలాంధ్ర - గజపతినగరం: బీజేపీ గజపతినగరం మండల శాఖ అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బూత్ స్వశక్తి అభియాన్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి పావని మాట్లాడుతూ శక్తి కేంద్ర ఇన్చార్జిలతో బూత్ కమిటీ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. బూత్ స్థాయిలో వాట్సాప్‌లో గ్రూపులు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దత్తిరాజేరు మండల శాఖ అధ్యక్షులు ఇనుముల సింహాచలం, బూత్ కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని కేజీపూడి శ్మశాన వాటిక రోడ్డు ఫార్మేషన్‌కు బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు ఫార్మేషన్ పనులకు మండల పరిషత్ నిధుల నుండి రూ.లక్ష రూపాయలను కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గలారి బంగారయ్య, వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మ, పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇంచార్జ్ మెరవల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం, జెసిఎస్ మండల కన్వీనర్ బోజంకి శ్రీను, మాజీ ఎంపీటీసీ సిరికి అప్పల సత్యనారాయణ, వైసీపీ నాయకులు ఆవగడ్డ వెంకటరావు, కన్నబాబు, వెంకటరావు, అడపా హరీష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల గెట్ టు గెదర్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: 1993 డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఐటీఐ బ్యాచ్ 30 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకొని సందర్భంగా ఎస్‌వీఎన్ లేక్ ప్యాలెస్‌లో ఉద్యోగులు, ఉద్యోగులు సభ్యులతో గెట్ టు గెదర్ ఏర్పాటు చేశారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆపరేషన్ పి.నాగేశ్వరరావు, డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.కృష్ణమూర్తి, హాజరై మాట్లాడారు. 30 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. కుటుంబ నేపథ్యం, పిల్లలు చదువులు, పిల్లలు అభివృద్ధి గురించి చెబుతున్నప్పుడు ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా గర్వపడుతున్నానని అన్నారు. విద్యుత్ రంగంలో ప్రజలకు సర్వీస్ చేయడం మన తల్లిదండ్రులు చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నామన్నారు. మిగిలిన సర్వీస్ కూడా ఆరోగ్యంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం టౌన్ ఏడీఈ ఎల్.సత్యనారాయణ, ఎస్.లక్ష్మణ, ఎస్.మురళి, కెవివి సత్యనారాయణ, పివి రవికుమార్, యంవిఎ సూర్యనారాయణ, జి.రామారావు, ఎ.రవి తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: వైసీపీ తరఫున నియోజకవర్గ ప్రజలతో మమేకమయ్యే జగనన్నే మా భవిష్యత్తు అనే భారీ కార్యక్రమానికి ఈనెల 7వ తేదీ నుంచి శ్రీకారం చుడుతున్నట్టు ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. ఎమ్మెల్యే మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 20వ తేదీ వరకు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 14 రోజులపాటు జరుగుతుందన్నారు. ప్రతిపక్షాల పేరుతో వికృత చేష్టలకు ఒడిగట్టి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ రథానికి అడ్డంపడే ప్రయ త్నాలు, కుట్రలు చేస్తున్న దుష్టశక్తులకు మా పార్టీ కార్యక్రమం తగిన గుణపాఠం చెబుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిశీలకులు శోభా హైమా వతి, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపులో కన్వీనర్లు, గృహసారదులదే కీలకపాత్ర

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - వేపాడ: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ గెలుపులో పార్టీ కన్వీనర్లు, గృహ సారథులే కీలకపాత్ర వహించాలని శృంగవరపు కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొండగంగబూడి, రామస్వామిపేట సచివా లయాల పరిధిలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, సోంపురం, బానాది, బల్లంకి, కుమ్మపల్లి సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుల సారధ్యంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆయా సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నాలుగేళ్ళ కాలంలో ప్రభుత్వం పార్టీలకు కుల మత వర్గాలకు అతీతంగా మంజూరు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించి సీఎం జగన్ కు అండగా నిలిచేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లోని పార్టీ కన్వీనర్లకు మెటీరియల్‌తో పాటు బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ, జడ్పీటీసీలు దొగ్గ సత్యవంతుడు, ఎస్.అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇంచార్జి మెరవల సత్య నారాయణ, వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మ, ఏఎంసీ చైర్మన్ మూకలకస్తూరి, జేసీఎస్ మండల ఇంచార్జి భోజంకి శ్రీను, సర్పంచులు గలారి బంగారయ్య, వడ్లమాని శర్మ, మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, యువజన విభాగం అధ్యక్షులు ఉగ్గిన శ్రీను, బానాది సర్పంచ్ కర్రి యశోద, చిన గుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, కుమ్మపల్లి సర్పంచ్ నౌడు అరుణ, ఎన్‌కెఆర్ పురం ఉపసర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, వైసీపీ నాయకులు అడపా హరీష్, మాజీ ఎంపీటీసీ సిరికి అప్పల సత్యనారాయణ, అవగడ్డ వెంకటరావు, బొడ్డు శ్రీను, నోకిరెడ్డి తాతారావు, వబ్బిన జగ్గారావు, బొయిదా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు షట్టర్ తెరిచిన నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: దాసన్నపేట ఎస్.బి.ఐ బజార్ రోడ్ బ్రాంచ్ నందు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు షట్టర్ ని తెరచి లోపలికి ప్రవేశించి, సీసీటీవీ ను ధ్వసం చేసి లాకర్ ను తెరవడానికి తెరవడానికి ప్రయత్నించిన నిందితున్ని రెండవ పట్టణ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీటీవీ ఫుటేజ్ మరియు క్లూస్ టీం ఫింగర్ ప్రింట్స్ ఆధారంగా జామి మండలం అన్నమరాజుపేట గ్రామానికి చెందిన పాత నేరస్థుడు కంటభక్త తౌడుగా గుర్తించారు.

రెండవ పట్ట ణ యస్ఐ షేక్ శంకర్కి వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాసన్నపేట జంక్షన్ వద్ద ముద్దాయిని పట్టుకొని విచారించగా దాసన్నపేట, ఎస్. బి .ఐ బజార్ రోడ్ బ్రాంచ్ తో పాటు కొత్తవలస ఎటిఎం కూడా చోరీ విఫలయత్నం చేసినట్లు, అదేవిధంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు ఉన్నట్లు, ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులలో ఉన్నట్లు అంగీకరించాడు. అదుపులోకి తీసుకుని నింది తుడిని రిమాండ్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు..

ఉపాధి కూలీలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదు

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలమండ

విశాలాంధ్ర - దత్తిరాజేరు: ఉపాధి కూలీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలమండ ఆదినారాయణ అన్నారు. షికారుగంజి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో కలిసి .ఉపాధి హామీ వేతన దారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీకి సంబంధించిన నిధులు గత బడ్జెట్ కంటే తగ్గించారని, దీనివల్ల దళితులు, గిరిజనులు, పేద, చిన్న, సన్నకారు రైతులు నష్టపోతున్నారని అన్నారు. బడ్జెట్లో నిధులు తగ్గించడం వలన వేతనదార్లకు ఇంతవరకు ఇస్తున్న వేసవి అలవెన్సు, మజ్జిగ, తట్ట, గుణపాలు, మేట్లకు ఇవ్వాల్సినవి అన్ని తొలగించారని అన్నారు. ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ రద్దు చేయాలని, రెండు పూటలా పని వద్దు ఒక్క పూటే పని చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆది, వేణు తదితరులు పాల్గొన్నారు.

వైయస్ జగన్ చెప్పారంటే కచ్చితంగా చేస్తారు

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - గరివిడి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 98% ఇప్పటికే పూర్తి చేశారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరిగిన వైయస్ఆర్ ఆసరా మూడవ విడత సంబరాలు నిధుల విడుదలలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదవాడి ఆర్థిక అభివృద్ధికై పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు అనేక అడ్డంకులు సృష్టిస్తూ పచ్చ మీడియా ద్వారా విష ప్రచారాలు చేయి స్తున్నాయని అన్నారు. 13099 మంది వైయస్ఆర్ ఆసరా లబ్ధిదారులకు 7.91 కోట్లు చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఏఎంసి చైర్మెన్ మీసాల విశ్వేశ్వరావు, మాజీ ఎంపీపీ కొనిసి కృష్ణం నాయుడు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములు నాయుడు, డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ్, ఏరియా కోఆర్డినేటర్ జి.సీతారామయ్య, ఏపీఎం ఎల్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

వలంటీరు సేవాగుణం

విశాలాంధ్ర - దత్తిరాజేరు: విజయనగరం సర్వజన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టి.బూర్జివలస గ్రామానికి చెందిన కలిశెట్టి అచ్చంనాయుడుకి అదే గ్రామానికి చెందిన వలంటీర్ లక్ష్మి బుధవారం హాస్పిటల్‌కి వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందించింది.

సామాజిక కార్యకర్తని ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - వేపాడ: మండ లంలోని బల్లంకి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కణితి సోమనాధంను శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గురైన సోమనాధం కాలు విరిగిపోగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరామర్శించి స్థానిక నాయకులు డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడుతో సంప్రదించి ఏ విధంగా సహకారం అందించాలో నిర్ణయం తీసుకుంటా మన్నారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇంచార్జి మెరవల సత్యనారాయణ, నాయకులు బొడ్డు శ్రీను, బోజంకి రామునాయుడు, కండిపల్లి పెద నాయుడు తదితరులు ఉన్నారు.

చెల్లూరు వద్ద స్టాపర్లు ఏర్పాటు

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: విజయనగరం రూరల్ పోలీసు స్టేషను పరిధిలో చెల్లూరు జాతీయ రహదారి వద్ద జిల్లా ఎస్పీ దీపిక ఉత్తర్వులు మేరకు బుధవారం స్టాపర్స్ ని ఏర్పాటు చేసి యాక్సిడెంట్లు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు రూరల్ సిఐ టివి తిరుపతి రావు తెలి పారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ టివి తిరుపతి రావు మాట్లాడుతూ రహదారి భద్రతలో భాగంగా వాహనాల వేగం నియంత్రించి, ప్రమా దాలు జరగకుండా స్టాపర్లు ఉప యోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గణేష్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మేడపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మెంటాడ: మెంటాడ గ్రామానికి చెందిన మండల ఆనంద్ (55) ఇంటి మేడపై నుంచి జారిపడి మృతిచెందారు. ఆంధ్ర ఎస్ఐ సిద్దార్థ్ కుమార్ అందించిన వివరాలు ప్రకారం మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో ఆనంద్ మేడపైకి వెళుతున్న క్రమంలో జారి పడ్డారు. తలకు బలమైన గాయం కావడంతో రక్తస్రావం ఎక్కువైంది. 108 వాహనం ద్వారా గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొం దుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా వుండగా ఆనంద్ కుమార్తెకు మే నెలలో వివాహం నిశ్చయించగా ఇంతలోనే ఆనంద్ మృతి చెం దడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆనంద్‌కు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

7న గిరిజన సదస్సు

విశాలాంధ్ర - బెలగాం: బెంతు ఒరియా, బోయ, వాల్మీకులను గిరిజన తెగల జాబితాలో కలపాలని రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానం రద్దు చేయాలని కోరుతూ ఈనెల 7వ తేదీ శుక్రవారం పార్వతీపురం గిరిజన సామాజిక భవనంలో ఉదయం పది గంటలకు జరుగనున్న సదస్సులో గిరిజన యువత పాల్గొని విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమ, నిరుద్యోగ సంఘాల నాయకులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్, ఆరిక

ప్రభాకర్, ఉర్లక నాగార్జున కోరారు. ఈమేరకు పార్వతీపురం మండలం బొడ్డ వలస గిరిజన గ్రామంలో సదస్సు కరపత్రాలను విడుదల చేసారు. ఈ సదస్సును గిరిజన, ఆదివాసీ, రైతు, రైతుకూలీ, వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు.

డిప్యూటీ సీఎం రాజన్నదొరకు డైరీ అందజేసిన సామల

విశాలాంధ్ర - పార్వతీపురం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొరకు ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం మర్యాద పూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన రాష్ట్ర యూనియన్ డైరీని అందజేసారు. డైరీలో సమాచారం చక్కగా పొందుపరిచారని అభినందించారని అన్నారు. అదేవిధంగా విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు సహకారం అందించాలని డిప్యూటీ సీఎం కోరారన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘానికి తమ సహకారం ఉంటుందని తెలిపారన్నారు.

పేద వర్గాల ఆశా జ్యోతి బాబు జగజ్జీవన్ రామ్

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: జిల్లా డి.బి.యస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతిని బుధవారం డీబీఎస్‌యూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పి.చిట్టిబాబు మాట్లాడుతూ పేద,పీడిత వర్గాల వారికి ఆశాజ్యోతి డా. బాబు జగజ్జీవన్ రామ్ అని తెలిపారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ రాజు, మాదిగ ఇండస్ట్రియల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు జోన్నాడ చిన్నారావు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యక్షుడు గండి రవి, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సంయుక్త కార్యదర్శి ఎం.సూర్య చంద్ర, పంచాయతీ సర్పంచ్ బోనెల విజయబాబు, రాయి ఈశ్వరరావు, కోరుకొండ వరలక్ష్మి, నక్కిడాపు పైడిరాజు, పి.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఖాదర్ బాబా దర్బార్‌లో రంజాన్ మాస 13వ దిన్ ఇఫ్తార్



విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పవిత్ర రంజాన్ మాస దశమ ఉపవాస దినాన్ని పురస్కరించుకుని హజరత్ ఖాదర్ బాబా ఔలియా దర్గా దర్బార్ షరీఫ్ లో బుధవారం సాయంత్రం 13వ రోజు ఇఫ్తియార్ లంగర్ ఘనంగా జరిగింది. సూఫీ సద్గురు సెహన్షా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ ఔలియా బాబా వారి ఛాన్కా తేరవీ సందర్భంను జప్తి చేసుకుంటూ వారి తనయులు, దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా.ఎం.డీ. ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) ప్రేమ పూర్వక ఇఫ్తార్ దావత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఖాదర్ బాబా అన్న ప్రసాదాన్ని అందించారు.

జోగమ్మపేటకు జలజీవన్ మిషన్ నీరు వచ్చేనా...?

విశాలాంధ్ర - సీతానగరం: లక్షలాది రూపాయలతో గ్రామంలో ఇంటింటికి మంచినీరు అందిస్తామని చెప్పి జోగమ్మపేట పంచాయతీలో పైపులు బిగించి ఏడాది గడిచిన ఇంతవరకు నీరు సరఫరా చేయలేదని జోగమ్మపేట సర్పంచ్ కల్యంపూడి సింహాచలం ప్రశ్నించారు. జలజీవన్ మిషన్ నిధులతో పాటు గ్రామ పంచాయతీ నిధులు కూడా కొంత గుత్తేదారుకు ఇచ్చిన పనులను పూర్తి స్థాయిలో చేయక పోవడం వల్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామంలో తాగునీరు ఇబ్బందులు, జలజీవన్ ఇబ్బందులు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా రెండు వారాల క్రితం స్పందనలో ఫిర్యాదు చేసిన ఇంతవరకు సమస్య పరిష్కారం జరగలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు స్పందించి మాకు త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సింహాచలం విలేకరుల వద్ద వాపోయారు.

మే 8, 9, 10 తేదీల్లో గ్రామ దేవత పండుగకు దండోరా

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం గ్రామ దేవత పండుగను మే నెల 8, 9, 10తేదీలో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దీనికి సంబందించి బుదవారం సాటింపు కార్యక్రమాన్ని (దండోరా) నిర్వహించారు. 12ఏళ్ళ తరువాత గ్రామ దేవత పండుగను తెస్తున్నందున ఘనంగా చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.భోగీతల్లి అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. సీతా నగరం పెదబోగిలి, అప్పయ్యపేట , బుడ్డిపేట, జోగమ్మపేట గ్రామాల్లో పండుగని జరుపుకుంటారని కమిటీ సభ్యులు తెలిపారు. సుమారు 20లక్షల రూపాయల అంచనాతో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో పెద్దలందరికీ ఆహ్వానాలు అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఒకరి స్వార్థం కోసం రైతులు బలి

ముంపునకు గురవుతున్న పంటపొలాలు

విశాలాంధ్ర - వంగర: ఒకరి స్వార్థప్రయోజనాల కోసం పంటలు పండక సాగు రైతులు నష్టపోతున్నారు. బయట నుంచి వచ్చిన ఓ వ్యక్తి చేపల చెరువులు ఇక్కడ తయారు చేసి రైతు బతుకులతో ఆటలాడుకొంటున్నారు. మడ్డువలస కుడికాలువ, తదితర వ్యర్థంగా బయటకు పోవలసిన నీరు పోయే మార్గాన్ని చేపల చెరువులో కలుపుకోవటం వల్ల, నీరు పోయే మార్గం లేక వ్యర్థనీరు నిత్యం సాగు భూముల్లోకి వెళ్తుంది. దీంతో ఆ పంటపొలాలు నీటి ముంపులో ఉంటూ పంటలు పాడై రైతులు నష్టపోతున్నారు. మండలంలో గల నిర్వాశిత గ్రామాలైన మెట్టమగ్గూరు, ఓనె మగ్గూరు, సంగాం గ్రామాలకు చెందిన వందలాది ఎకరాల సాగు భూములు ముంపులో ఉంటూ వేసవి పంట సాగుకు వీలు లేకుండా వ్యర్థంగా నీటి ముంపు వల్ల పంటలు వేయలేని స్థితిలో వున్నారు. విశాఖపట్నంనకు చెందిన సీతారామ (చేపల)రాజు ఇక్కడ కొంత భూమిని కొని వాటినిచేపలు చెరువులుగా మార్చి రైతులను దెబ్బతీస్తున్నారని అన్నారు.

ఆదివాసీల అక్రమ అరెస్టులు అన్యాయం

- టిడిపి ఇన్చార్జి నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట: బోయ, వాల్మీకిల్ని ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన తీర్మానంపై ఆదివాసి ఎమ్మెల్యేలు సంతకాలు చేసి గిరిజన ఓట్లతో గెలిచి వారికి అన్యాయం చేయడంపై మన్యం ప్రాంతంలో గిరిజన సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందినటువంటి నాయకులు, ఉద్యోగ సంఘాలు తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కళావతి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్న తరుణంలో ఆదివాసీ నాయకులను పోలీసులు అక్రమ అరెస్టు చేయించడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ సీతంపేట పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని గిరిజన నాయకులకు అక్రమ అరెస్టు చేయడం అన్యాయమని వారిని తక్షణమే విడుదల చేయాలని తెలిపారు పాలకొండ ఎమ్మెల్యే కళావతి గిరిజనుల ద్రోహి అని నియోజకవర్గంలో ఎమ్మెల్యేను అడ్డుకుంటామని తెలియజేయడంతో ఈ విధమైన అక్రమ అరెస్టులు పోలీసులు చేసి గిరిజనుల మనోభావాలను దెబ్బతీయడం చాలా అన్యాయమని తెలిపారు, ఐటిడిఏ లో ఏర్పాటు చేసినటువంటి మూడో విడత ఆసరా కార్యక్రమానికి ఎమ్మెల్యే కళావతి పాల్గొనడానికి వస్తు సీతంపేట స్టేషన్ కు వెళ్లే సమయంలో గిరిజన నాయకులకు, ఎమ్మెల్యేకు తీవ్ర వాగ్వాదం జరగడంతో ఇరువురు కు పోలీసులు సద్ది చెప్పి అక్కడ నుంచి పంపించి వేశారు, గిరిజనులకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటాలు ఆగవని గిరిజన నాయకులు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ అందరి వాడు

విశాలాంధ్ర-పాలకొండ: బాబూ జగ్జీవన్‌రామ్ భారత దేశ ప్రజలకు ఎనలేని సేవలు చేసి అన్ని వర్గాల ప్రజలకు అందరి వాడుగా ఖ్యాతి గడించారని ఎమ్మెల్సీ పి. విక్రాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయ ఆవరణంలో చైర్‌పర్సన్ వై. రాధాకుమారి, కమిషనర్ సర్వేశ్వరరావు, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లు, దళిత సంఘాల నాయకులతో కలిసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి జరుపుకోవడం ఆనందదాయకమని, ఆయన చూపిన మార్గంలో అందరం నడవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, అప్పుడే జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు అర్పించినట్లు అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో విశ్రాంత అధికారి, దళిత సంఘాల నాయకులు కళింగ ప్రేమభూషణ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హనుమంతురావు, వై. సతీష్, బి. మోహనరావు, బి. విశ్వేశ్వరరావు, కౌన్సిలర్‌లు కె. మోహనరావు, డి. పాపినాయుడు, కె. విజయకుమార్(బాబి), మరియదాస్, పి. భాను, కేశవరావు, ఉద్యోగులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమైక్యశంఖం పూరిద్దాం...తెలగజాతిని కాపాడుదాం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైన తెలగ జాతిని సమైక్య పరచి ప్రధానమైన బీసీ స్టేటస్, రాజకీయ రంగంలో ఏకాభిప్రాయంతో ముందుకు సాగుదామని జిల్లా తెలగ సంఘ ప్రతినిధులు ప్రతిన పూనారు. రోటరీ కమ్యూనిటీ హాల్లో జిల్లా తెలగ సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు ఎజ్జు మురళీ కృష్ణ అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులు మురళీ కృష్ణ మాట్లాడుతూ ఏడాదిలో సంఘం తరపున గణనీయమైన కార్యక్రమాలు చేపట్టామని, తమ కార్యవర్గ పనితీరును విశ్లేషించాలని కోరారు. సంఘ ప్రముఖులు డాక్టర్ విఎస్ ప్రసాద్, వాదా ప్రసాదరావు, దిమిలి అచ్యుతరావు మాట్లాడుతూ జిల్లా సంఘం ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు చేసిన కృషిని వివరించారు. తెలగ కల్యాణ మండపం నిర్మాణానికి తగు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. కల్యాణ మండపం నిర్మాణానికి సుమారు కోటి రూపాయిలకు పైగా విలువైన స్థలాన్ని విరాళంగా అందించిన ఆర్.కె మాస్టారుకు సమావేశం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. సమావేశంలో శ్రీకాకుళం జిల్లా తెలగ సంఘ అధ్యక్షులు అజిత్ కుమార్, సంఘ నాయకులు పి. రామకృష్ణ, జగదీష్. కె. మురళీ, పాలుశ్రీను, సంఘ సారధులు మొంగం నారాయణరావు, డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డోపింగ్ కంట్రోల్ ఆఫీసర్ వసుపురెడ్డి శ్రీనివాసరావు, టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ అడపా శ్యామ్ కుమార్, బిసిసిఐ ఆల్ ఇండియా పానెల్ స్కోరర్ తోట విజయ్, బాక్సింగ్ కోచ్ ఊడి సంతోష్ కుమార్, నేషనల్ సబ్ జూనియర్ బాక్సర్ ఊడి జయరాంలను సత్కరించారు. సంఘ ప్రగతికి కృషి చేస్తున్న ముదిలి శ్రీనివాసరావును కార్యవర్గంలోకి తీసుకుంటున్నట్లు అధ్యక్షులు ప్రకటించి సత్కరించారు. సమావేశానికి ముందు గాయత్రి, హేమలత ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

గురుకులపాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం ఐటీడిఎ ఆధ్వర్యంలో గల ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల రెసిడెన్సియల్ పాఠశాలల యందు 2023-24 విద్యాసంవత్సరంనకు రాతపరీక్ష ద్వారా 5వ తరగతి ప్రవేశానికి మరియు 6 నుండి 9వ తరగతి మిగిలియున్న సీట్లకుగాను ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులు కోరబడుచున్నవని ఐటీడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ విష్ణు చరణ్ ఒకప్రకటనలో తెలిపారు. కొమరాడ,కురుపాం, భద్రగిరి, పి కోనవలస గురుకులాల్లో 5వ తరగతిలో 80సీట్లు చొప్పున భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఈనాలుగు గురు కులాల్లో 6వ తరగతిలో 17, 7వ తరగతిలో ఏడు, 8వ తగగతిలో ఐదు, 9వ తరగతిలో ఐదు సీట్లు ఖాళీగా ఉన్నాయని, వాటిని కూడా భర్తీ చేయడం జరుగుతుందన్నారు.ఆంగ్లమాధ్యమంలో ప్రవేశంల కొరకు ఈనెల 30లోగా ఆన్ లైన్ వెబ్ సైట్ %www.aptwgurukulam.ap.gov.in% ద్వారా ధరఖాస్తులను అర్హులైన విధ్యార్థులు చేసుకోవాలని కోరారు.5వ తరగతి ప్రవేశానికి 4వతరగతి పాసై ఉండాలని, మిగిలిన తరగతులకు దాని ముందు తరగతులు చదివి పాసయిన తెలుగు, ఇంగ్లీషు మీడియం విద్యార్థులు అర్హులని చెప్పారు.5వతరగతి ప్రవేశానికి ఎస్టీ, ఎస్టీ, బిసి, ఒసి కులాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో 4వతరగతి చదివి ఉండాలన్నాడు. తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఆదాయం సంవత్సరానికి రూ. 1,00,000/- మించి ఉండరాదని, పూర్తి వివరాలతో కూడిన సమాచార పత్రం కొరకు, ధరఖాస్తుకొరకు %www.aptwgurukulam.ap.gov.in% వెబ్ సైట్ చూడవలెనని చెప్పారు. ధరఖాస్తులను ఆన్ లైన్ లో సమర్పించడానికి ఆఖరుతేదీ ఈనెల 30అని , మరిన్ని ఇతర వివరాల కొరకు సమీప గురుకుల విద్యాలయముల యందు లేదా కన్వీనర్ ప్రిన్సిపాల్ సెల్‌నెం.9490957213, 9492450649ను లేదా గురుకులం ఇంచార్జ్ సెల్ నెం. 9492450649 కు సంప్రదించాలని కోరారు.

భారీగా నాటుసారా స్వాధీనం..ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.విద్యా సాగర్ నాయుడు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి పార్వతీపురం మండలం బొడ్డవలస గ్రామంలో నాటు సారా అమ్ముతున్న పీడిక అప్పన్న అను వ్యక్తిని అదుపులోకి తీసుకుని 510 లీటర్ల నాటు సారాతో పాటు ద్విచక్ర వాహనంను సీజ్ చేసి, విచారణలో అక్రమంగా సారా సరఫరా చేస్తున్న ఒడిషా రాష్ట్రం జగ్గుడా గ్రామానికి చెందిన కద్రక. రామన్నపై కేసు నమోదు చేయడం జరిగిందని, అలాగే పార్వతీపురం ఈయస్టీఫ్ టీమ్, ఏపీయస్పి టీమ్ సంయుక్తంగా పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామ సమీపంలో దాడులు జరిపి 360 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని, అదే గ్రామానికి చెందిన బంగారి. వెంకట్, సిరిపురపు. ప్రశాంత్, బంగారి. అర్జున్ఏ తవుడు మరియు నాటు సారా సరఫరాదారుడు ఒడిషా రాష్ట్రం చోరిపల్లి గ్రామానికి చెందిన బాలు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ ఉపేంద్ర తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సబ్ ఇన్స్పెక్టర్లు శేఖరం, రమణ, రాజశేఖర్, ఏపీఎస్పీ సిబ్బంది మరియు యస్ఈబి సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ జోన్ వన్ సమావేశానికి హాజరైన శివరామకృష్ణ

విశాలాంధ్ర - గజపతినగరం : విశాఖలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ జోన్ 1 సమావేశానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ హాజరయ్యారు శివరామకృష్ణతో పాటు గజపతి నగరం నియోజకవర్గం నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు

ఎస్.కోట మీదుగా నాగసాధువు పర్యటన

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణం మీదుగా నాగసాధువు (అఘోర) బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వశాంతి కోసం దేశ పర్యటన చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెలలో జరగనున్న కాశీ పుష్కరాల్లో హిందూ ప్రజలు, భక్తులు పాల్గొని పుణ్యం సంపాదించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తికి ఆధ్యాత్మిక చింతన అవసరమని, ముక్తితోనే మోక్షం వస్తుందని తెలిపారు. కాగా నాగసాధువుని పలువురు భక్తులు దర్శించుకుని కాళ్లకు దండం పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. పలువురు భక్తులు నాగసాధువుకి నగదు అందజేసినా తీసుకోకపోవడం విశేషం. అయితే పాలు, తినుబండారాలను తీసుకుని అతనితో ప్రయాణిస్తున్న సాధారణ సాధువులకు నాగసాధువు అందజేశారు.

టీడీపీ సదస్సులో బలిజిపేట నేతలు

విశాలాంధ్ర - పార్వతీపురం : టీడీపి జోనల్ సదస్సుకు బలిజిపేట మండలం నుండి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళినట్లు మండల పార్టీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాల్, నియోజకవర్గ నాయకుడు వాడాడ రాము తెలిపారు. ప్రాంతీయ సదస్సులో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి విచ్చేసిన పలువురు నాయకులను కలసి వారితో కలిసి పోటీలుతీసుకున్నారు. వారితోపాటు నియోజక వర్గం ఐటీడీపి నేతలు బార్నాల సీతారాం, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించే సమావేశం ద్వారా పార్టీ పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు అంతా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు

విశాఖలో జరిగే టీడీపీ రీజనల్ సదస్సుకు తరలి వెళ్ళిన మండల టీడీపీ నేతలు

విశాలాంధ్ర - సీతానగరం : విశాఖపట్టణంలో టీడీపీ జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించే టీడీపీ రీజనల్ సదస్సుకు మండల టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరి ప్రత్యేక బస్సులో తరలి వెళ్ళారు. మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి తిరుపతిరావు, కార్యదర్శి రౌతు వేణుగోపాల నాయు డుతో పాటు బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, జొన్నాడ గరికయ్య, లక్ష్మణ, పెంట సత్యం నాయుడు,రెడ్డి బీమశంకర్, మూడడ్ల వెంకటనాయుడు, శంకరరావు, వంజరాపు గుంపస్వామి, కిల్లాడ శంకరరావు, ఉడమల సూర్యనారాయణ, కొట్నాన రామకృష్ణ, భాస్కరరావు, రెడ్డి సింహాచలం నాయుడు, వాకాడ పారినాయుడు, దాసరి సింహాచలం, పెంట ఉమా, వాసు తదితరులు పాల్గొన్నారు. టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అధ్వర్యంలో వారంతా తరలి వెళ్ళారు.

ఘనంగా స్వామివారి దశమ ఉత్సవాలు

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంలోని సువర్ణముఖినదీ తీరాన గల రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంతో పాటు శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలలో దశమ వార్షిక మహోత్సవములు రెండోరోజు బుదవారం ఘనంగా జరిగాయి. బుధవారం నిత్యారాధనం, అగ్నిప్రతిష్ఠ, పతాకప్రతిష్ఠ తీర్థప్రసాద గోష్ఠ, సుదర్శన నారసింహయాగం తీర్థ ప్రసాద గోష్ఠ, నిత్య హెూమములను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురువారం నిత్యారాధనం, నిత్య హెూమములు, తీర్థ ప్రసాదగోష్ఠ, శ్రీవేణుగోపాలస్వామి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణ మహోత్సవాలు, తీర్థ ప్రసాదగోష్ఠ ఉంటాయని అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు తెలిపారు. దీంతో పాటు గురువారం సాయంత్రం ఆలయ నిర్వహకులు చెలికాని వెంకటగోపాలకృష్ణ భారతి దంపతులు 58రకాల స్వీట్లతో కూడిన సారెను దేవునికి అందజేస్తారని అర్చకులు పీసపాటి తెలిపారు. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి దేవుని ఊరేగింపును కోలాటం, మందుగుండు సామగ్రితో ఘనంగా అన్ని వీదుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమంచి శ్రీనివాసాచార్యులు, పీసపాటి రామాను జాచార్యులు, కె.మురారి, బృందావనం ఉదయ కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

అమృత సరోవర్ ట్యాంకు పనుల పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో పలు గ్రామాల్లో పనులు చేస్తున్న అమృత్ సరోవర్ ట్యాంకుల నిర్మాణం పనులు చురుగ్గా జరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు. బుదవారం మండలంలోని కోట సీతారాంపురం గ్రామంలో అమృత సరోవర్ ట్యాంకుల నిర్మాణం పనులు ఆయన పరిశీలించారు. మండలములో మంజూరైన ట్యాంకుల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ భాను, జెఈ కృష్ణారావు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో సమావేశం నిర్వహణ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం మండల సిబ్బందితో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. మండలములో ఉపాధి హామీ పథకం ద్వారా చేయాల్సిన పనులు,లక్ష్యాలు, కూలీల లక్ష్యాలు తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో పనుల్లో, వేతనదారులులో ముందంజలో ఉండేలా నిరంతరం సిబ్బంది పర్యవేక్షణ చేయాలని కోరారు.

గర్భిణీ, బాలింతల గృహ సందర్శన చేసిన డీఐఓ

విశాలాంధ్ర - బెలగాం : బలిజిపేట మండలం పి.చాకరాపల్లి, అజ్జాడ గ్రామాల్లో బుధవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టీ. జగన్మోహనరావు సందర్శించి పిల్లల వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. టీకా కేంద్రంలో ఉండాల్సిన వ్యాక్సిన్ కిట్, అందులో వ్యాక్సిన్ శీతోష్ణ స్థితి, అత్యవసర మందుల కిట్, హబ్ కట్టర్, టీకా అర్హుల జాబితాను పరిశీలించారు. అదేవిధంగా టీకా కార్డులను పరిశీలించి గడువు తేదీలో టీకా వేస్తున్నది లేనిది పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. వేసవి కాలంలో పిల్లలు, గర్భిణీలపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం గర్భిణీలు, బాలింతల గృహ సందర్శనలు చేసి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించి మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేశారు. డీ హైడ్రేషన్ కు గురికాకుండా నీరు, మజ్జిగ, నిమ్మరసం, బార్లీ, ఓఆర్ఎస్ మొదలగు ద్రావణాలను ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా గర్భిణీలు, బాలింతలు అత్యవసరమైతే తప్ప దూర ప్రాంతాలు, బయటకు ఎక్కవగా వెళ్లరాదని తెలియజేస్తూ వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గర్భిణీలు, బాలింతలు గృహ సందర్శనలు చేసి వైద్యాధికారులకు ఆరోగ్య నివేదికలను అందజేయాలని డిఐఒ జగన్మోహనరావు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పి. చిన్నమ్మలు, ఎమ్. సోనియా, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గిరిజనులకు హైజానిక్ కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఆవిర్భావ దినోత్సవం, మాజీ ఉప ప్రధాని మంత్రి సమతావాది, సంఘసంస్కర్త, హరిత విప్లవానికి నాంది పలికిన మానవతావాది, బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పార్వతీపురం మండలం వెలగవలస పంచాయతీ పిండిలోవ గ్రామంలోని గిరిజనులకు హైజానిక్ కిట్లు, రెడీమేడ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపించాలని కోరారు. రక్తహీనతతో బాధపడుతున్న గిరిజన ప్రజలకు తగు సూచనలు సలహాలు అందచేశారు. గిరిజన మహిళలకు చీరలను, చిన్నపిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లను, గిరిజన యువకులకు, పెద్దలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బడే నాగభూషణరావు, కోశాధికారి పెంటపాటి సూర్యారావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చుక్క భాస్కర రావు, గెంబలి గణేష్, బోటు రామకృష్ణ, సర్పంచ్ మెల్లిక వెంకయ్య (దాలమ్మ), సెక్రటరీ గుజ్జల పకీరు, ఉపాధ్యాయులు కె. కృష్ణ, డి. జగదీష్ , జీవితకాల సభ్యులు కొత్తగుండు దిలీప్ కుమార్, కోల సీతారాం, బొండపల్లి వెంకటరమణ, నందిగాన ముని సాయి, మేడిశెట్టి ఈశ్వరరావు, నాగిరెడ్డి సింహాచలం, చుక్క చంద్రరావు, స్వచ్ఛంద కార్యకర్తలు, వాలంటరీ కొండగొర్రి అప్పలస్వామి, జిల్లా కోఆర్డినేటర్ యమ్మల జనార్ధనరావు పాల్గొన్నారు.

బాలసదనంలో ప్రవేశాలు

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరంలోని బాలసదనంలో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని బాలసదనం వసతి గృహ సంక్షేమ అధికారి సంధ్య కోరారు బుధవారం విశాలాంధ్ర విలేకర్ తో మాట్లాడుతూ వసతి గృహంలో ఉచిత భోజన వసతి సదుపాయాలతో కూడిన విద్యా బోధన జరుగుతుందన్నారు ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు చదివిన పిల్లల మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఎవరైనా జాయిన్ కాబోయే పిల్లలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

జగజ్జీవనరామ్ బాటలో అందరం నడవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : బాబు జగజ్జీవన రామ్ బాటలో ప్రతి ఒక్కరం నడవాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం ఆయన 116వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో గల ప్రధాన రహదారిపై గల ఆయన విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, ఉద్యోగులలో కలిసి ఘనంగా నివాళులు అర్పించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ తండ్రి శోబీరామ్, తల్లి వసంతిదేవి కాగా, బీహార్‌లోని షాహాబాద్ (ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో ఆయన జన్మించారన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందు పూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలక్రిష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ గోర్లి మాధవరావు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, గ్రామాల సర్పంచ్లు, వైసీపీ సీనియర్ నాయకులు, దళిత సంఘాల నాయకులు, జిల్లా మాదిగ సమైక్య సంఘం సభ్యులు, జేఏసీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా డీఈఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం జయంతిని సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిఈఓ ఎస్.డి.వి రమణ పాల్గొన్నారు. జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ పి. వెంకటేశ్వర్లు, సూపరిండెంటెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రాం దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

పార్వతీపురం : బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప పరిపాలనాదక్షులని, నీతి, నిజాయితీలకు మారుపేరుగా నిలిచారని టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్, నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా నియోజక వర్గంలోని టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల ఉద్యోగ భద్రతకు కృషి చేశారన్నారు. 1952 నుండి 36 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం వివిధ హెూదాలలో పనిచేసి రికార్డు నెలకొల్పారని ఆయన చెప్పారు. ఆహార శాఖా మంత్రిగా పని చేసిన సమయంలో ఆహార ధాన్యాలు కొరత ఉండేదని దానిని అధిగమించుటకు హరిత విప్లవం తీసుకువచ్చారని, ఆయన అనేక కీలక శాఖలు నిర్వహించి వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, మండలపార్టీ అధ్యక్షుడు దొగ్గ మోహన్, టీడీపి నాయకులు గర్భాపు ఉదయభాను, గొట్టాపు వెంకటనాయుడు, రెడ్డి శ్రీనివాసరావు, కోలా బాబు, తాతపూడి వెంకటరమణ, బడే గౌరునాయుడు, బోను దేవీచంద్ర మౌళి, నారాయణరావు, కెంగువ సుధీర్, బంకపల్లి రవికుమార్, కోలా వెంకటరావు, సిరిపురపు భాస్కరరావు, తాన్న ప్రసాద్, గొంగాడ రామమూర్తి, మరిశర్ల కార్తీక్ నాయుడు, శంబంగి తిరుపతిరావు, బేత లక్ష్మణరావు, మరియదాస్, జాగాన రవిశంకర్ మండలంలోని కీలకమైన నాయకులు పాల్గొన్నారు. వారంతా అక్కడ నుండి వాహనాలు ద్వారా విశాఖలో జరిగే టీడీపీ ప్రాంతీయ సదస్సుకు తరలి వెళ్ళారు.

విజయనగరం క్రైమ్ : భారతదేశపు తొలి కార్మిక శాఖ మంత్రి బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం గుండాలపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ బలహీన బడుగు ప్రజల మనిషిగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా, స్వతంత్ర భారత్ దేశపు తొలి కార్మిక శాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంది జగదీశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదాడ నాగరాజు, ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డేపల్లి రాకృష్ణారావు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : దళిత సంస్కర్త, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలు భావితరాలకు ఆదర్శప్రాయమని మేయర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం బాబూ జగజ్జువన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సంఘసంస్కర్తగా, స్వాతంత్ర సమరయోధులుగా బాబూ జగజ్జీవన్ రామ్ సేవలు కొనియాడ దగ్గవని అన్నారు. బీహార్ ప్రాంతానికి చెందిన వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించారని అన్నారు. భారత ఉప ప్రధానిగా ఆయన సేవలు మరువరానివని అన్నారు. భారత పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ శాఖల మంత్రిగా పదవులను అలంకరించి దేశ సేవకు అంకితమయ్యారని అన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. 1937లో బీహార్ శాసనసభకు తొలిసారిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించి, బలీయమైన రాజకీయ వ్యక్తగా ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి, కార్పొరేషన్ మేనేజర్ ప్రసాదరావు, రోజా రాణి, భారతి తదితరులు పాల్గొన్నారు.

వేపాడ : స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత జన బాంధవుడు, సంఘసంస్కర్త, బాబు జగజీవన్ రామ్ 115వ జయంతి వేడుకలను బుధవారం మండలంలోని నీలకంఠ రాజపురం గ్రామంలో ఉన్న బాబు జగజీవన్ రాం విగ్రహానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చినరామనాయుడు చేతుల మీదుగా పూలమాలలు వేసి నమస్సుమాంజలి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం జోధ్పూర్ జిల్లా చందువా గ్రామంలో 1908లో జన్మించిన ఆయన కలకత్తా యూనివర్సిటీలో బీఎస్సీ చదివిన ఆయన భారతదేశ స్వతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం పాటుపడిన ఆయన భారతదేశ మాజీ ఉప ప్రధానిగా దేశ చరిత్రలో నిలిచారని డీసీసీబీ చైర్మన్ వి.వి.చిన రాము నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకల, గ్రామ సర్పంచ్ గొటివాడ దేవి, ఉప సర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, చిన గుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, బూసరి సింహాచలం నాయుడు దళిత నాయకులు జి.లక్ష్మణరావు, అప్పారావు, ఈశ్వర రావు, మరియదాసు,అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : సత్యా కళాశాలలో గతంలో మన దేశ ఉప ప్రధానమంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఎంతో అంకితభావంతో పనిచేసి దేశానికి ఎంతో సేవనందించారని ఇటువంటి మహనీయులను స్ఫూర్తిగా విద్యార్థులందరూ

తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బొబ్బిలి : భారతదేశ మాజీ ప్రధాని, బడుగు బలహీన వర్గాల నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రహదారులు భవనాలశాఖ బంగ్లా వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే శంబంగి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమ నేత, సంస్కరణవాది బాబూ జగ్జీవన్ రామ్ అని, పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. దేశంలో ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, పట్టణ జేసీ ఎస్ కన్వీనర్ రేజేటి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : బడుగు బలహీన వర్గాల నేత, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలో గల ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి టిడిపి నియోజక వర్గం ఇన్చార్జి ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబినాయన) మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యు లందరితో కలిపి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.